# రెండు బైకులు ఢీ ఒకరి మృతి

కామారెడ్డి  ప్రతినిధి ఆగస్టు 22. (ప్రజాజ్యోతి) పాల్వంచ మండల శివారులో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో  కామారెడ్డికి చెందిన హనుమాన్లు అక్కడికక్కడే మృతి చెందాడు. మాచరెడ్డి మండలం గజ్య నాయక్ తండ వాసి పందరి కి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ లో కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు.






శుక్రవారం। 22। ఆగస్టు। 2025 । పేజీలు 4



## మత్తు పదార్థాల రహిత జిల్లాగా కామారెడ్డిని

# తీర్చిదిద్దుతాం

2

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్
- మత్తు పదార్థాల నిర్మూలనపై జిల్లా స్థాయి సమావేశం




# నలుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్

ఎస్పీ రాజేష్ చంద్ర

4

## పోలీసు వాహనాల తనిఖీలు తప్పించుకునేందుకు వెళ్తూ..

- బస్సును ఢీకొన్న బైక్
- ఇద్దరి మృతి..
- మరో బైక్ కూడా ఢీ.. మరో ఇరువురికి గాయాలు
- బాన్సువాడలో విషాదం



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 22

పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారని భయపడి వేరే దారిలో వెళ్తూ ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన కామారెడ్డి జిల్లాలో జరిగింది. బాన్సువాడ మండలం బోర్లం గ్రామం శివారులో పోలీసులు తనిఖీలకు భయపడి టీవీఎస్ ఎక్సెల్ వాహనానికి దారి మళ్ళించారు. పోలీసులకు పట్టు పడకూడదు అని ఏకంగా యమునికే పట్టుబడ్డారు ఇద్దరు. చిన్నపాటి తొందరపాటుతో ప్రాణాలను కోల్పోయారు. ఈ ఘటన బాన్సువాడ మండలం బోర్లం శివారులో పోలీసుల తనిఖీలకు భయపడి టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని దారి మళ్ళించారు. ఈ క్రమంలో ఎదురుంగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టారు. ఈ ఘటనలో గాంధారి మండలం సోమ్లనాయక్ తండకు చెందిన రమావత్ గోవింద్ అక్కడికక్కడే మృతి చెందగా, . రమావత్ రాములు మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ కు తరలింపు .వీరి వెనకాలే వస్తున్న మరో బైక్ కూడా బస్సును ఢీ కొట్టింది. దీంతో మొహమ్మద్ నగర్ మండలం కొమ్మలంచ గ్రామానికి చెందిన హనుమాన్లు,గంగాధరలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు అయితే ఈ ప్రమాదానికి పోలీసులే కారణమని తండ వాసుల మృతదేహాలతో పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా బైఠాయించారు.

# అనిశా వలలో ఆర్మూర్ ఎంవీఐ

## 25  వేలు లంచం తీసుకుంటుండగా .. రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన వైనం

భీమ్ గల్ ఆగష్టు 21( ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా  ఆర్మూర్ ఎంవీఐ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు గురువారం ఉన్నపళంగా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.వాహనాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ రెన్యువల్, లెర్నింగ్ లైసెన్సు లకు ఎంవీఐ గుర్రం వివేకానంద రెడ్డి అతని డ్రైవర్ తిరుపతి ఓ వ్యక్తి నుంచి రూ.25 వేలు లంచం డిమాండ్ చేశారు.సదరు వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్  ఆధ్వర్యంలో గురువారం 16 మందితో కూడిన బృందం ఆర్మూర్ ఎంవీఐ కార్యాలయం చుట్టుపక్కల నిఘా ఉంచారు. ఫైళ్లు పెండింగ్ ఉన్న  సదరు వ్యక్తి ఎం వి ఐ అధికారి డ్రైవర్ తిరుపతి కి వాహనం యజమాని 25000



అందించాడు. అధికారి డ్రైవర్ తిరుపతి ఆ డబ్బుని ఎంవీఐ వివేకానంద రెడ్డి చేతికి  ఇస్తుండగా  ఏ సి బి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అధికారి తో పాటు డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు

# మత్తు పదార్థాల రహిత జిల్లాగా కామారెడ్డిని తీర్చిదిద్దుతాం

## - కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 22. (ప్రజాజ్యోతి) గురువారం ఐడిఓసి లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులతో జిల్లాలో మదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మానవులను మానసికంగా పశువుల స్థాయికి తీసుకువెళ్తాయని, మత్తు పదార్థాలకు బానిస వ్యక్తులు సమాజంలో అరాచకాలను సృష్టిస్తారని అన్నారు. జిల్లాలో ఏ స్థాయిలో కూడా మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకుండా అన్ని పాఠశాలలు, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన యాంటీ డ్రగ్ కమిటీలు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ఫలితాలను వివరించాలని అన్నారు. అలాగే పోలీస్ ఎక్సైజ్ తదితర శాఖలో అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి నిషేధిత మత్తు పదార్థాలు సరఫరా కాకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మద్యానికి బానిసైన వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ చేసి సాధారణ స్థితికి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల స్థాయి నుండి డిగ్రీ స్థాయి వరకు విద్యార్థులు ఎవరైనా విచిత్రం గా ప్రవర్తించిన, క్లాసులకు హాజరు కాలేకపోయినా, అనారోగ్యం పాలైన ఆయా విద్యార్థులకు గుర్తించి వాటికి గల కారణాలను పూర్తిగా పరిశీలించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా అన్ని స్థాయిల విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, విద్యాశాఖ మరియు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ వారు మరింత ఎక్కువగా మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు, డిడబ్ల్యుఓ ప్రమీల, డీఈవో రాజు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జిల్లా బాలల సంరక్షణ అధికారి, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డెంగ్యూ, మలేరియా వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారులు

గాంధారి ఆగష్టు 21(ప్రజాజ్యోతి) గాంధారి మండలములోని గౌరారం పంచాయతీ పరిధిలోని హేమ్లానాయక్ తండాలో గురువారం వైద్యశాఖ ఆధ్వర్యంలో దోమల లార్వా నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఉత్తునూర్ వైద్యాధికారి డాక్టర్ సాయికుమార్ మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పనికిరాని పాత వస్తువులను తొలగించాలని ప్రజలకు సూచించారు. రోజూ వాడే నీటి డ్రములు, తొట్టీలను వారానికి రెండు సార్లు శుభ్రం చేసి మూతపెట్టాలి. దోమలు కుట్టకుండా పూర్తి దుస్తులు ధరించాలి. గర్భిణీలు, చిన్నపిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ సబ్ యూనిట్ అధికారి పాశం గోవిందారెడ్డి, డివిజన్ సామాజిక ఆరోగ్య అధికారి ఠాగూర్, ఆరోగ్య పర్యవేక్షకులు ఎండి నయీమ్, ఎం ఎల్ హెచ్ పి మహేశ్వరి, ఆరోగ్య కార్యకర్త అన్నపూర్ణ, మౌనిక, ముక్తా భాయ్, సునీత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ డి ఓ ను కలిసిన కురుమ సంఘం నాయకులు



బాన్సువాడ ఆర్ సి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి) ఉమ్మడి నిజామాబాదు కామారెడ్డి జిల్లా ల గొర్రెల మేకల సహకార సంఘం అధ్యక్షులు మరికంటి భూమన్న కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కలవగడ్డ పార్వగొండ ఆధ్వర్యంలో ఆర్ డి ఓ ను తన కార్యాలయంలో కలిసి రెండు రోజుల క్రితం 650 గోర్ల ముగ్గురు గొర్ల కాపరులను సురక్షితంగా మంజీరా నుండి ప్రాణాలతో కాపాడినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు గంగుల గంగారం కామారెడ్డి జిల్లా కురుమ సంఘం యూత్ ఇంచార్జ్ జెల్దవర్ రమేష్ బాన్సువాడ మున్సిపాలిటీ కౌన్సిలర్ సరిత నర్సు గొండ జుక్కల్ నియోజకవర్గ కురుమ సంఘం యూత్ ఇంచార్జ్ హనుమాన్ హెూటల్ సాయిలు లక్క పల్లి బీరుగొండ బీర్కూర్ మండలం ఉపాధ్యక్షులు బాన్సువాడ కాన్సెన్సీ కురుమ యోజన సంఘం కోశాధికారి లక్కపల్లి నాగయ్య బాన్సువాడ కాంసెన్సీ కురుమ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కురుమ రఘు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయం చేయడం సరికాదు

### జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



రామారెడ్డి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి) రైతులపై రాజకీయం చేయడం సరైనది కాదని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించవలసిన రసాయన ఎరువులను కేటాయించకుండా, సరఫరా చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు యూరియాను సరఫరా చేసి,తెలంగాణ రాష్ట్రానికి రావలసిన వాటా కంటే తక్కువ యూరియ ను సరఫరా చేసి రైతులపై రాజకీయం చేయడం సరైనది కాదని, రైతులకు కావలసిన యూరియాను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల రాజకీయ పార్టీలు రాజకీయం చేయడం సరైనది కాదని,ఏది ఏమైనా పార్టీలకతీతంగా బిజెపి ప్రజాప్రతినిధులు సంబంధిత కేంద్ర మంత్రి వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లి రాష్ట్రానికి రావలసిన రసాయన ఎరువులను వచ్చేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## కార్పొరేట్ పాఠశాలకు దీటుగా బోధన

### -జిసిడివో సుకన్య



నాగిరెడ్డిపేట్, ఆగష్టు21(ప్రజాజ్యోతి): కార్పొరేట్ పాఠశాలకు దీటుగా కేజీబీవీల్లో విద్యతో పాటు పౌష్టికహారాన్ని అందిస్తున్నామని జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారిణి (జీసీడీవో) సుకన్య అన్నారు. గురువారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్బంగా విద్యార్థినుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో సరుకులు,రికార్డులను తనిఖీ చేశారు. తరగతి గదులు,మరుగుదొడ్ల నిర్వహణ తీరును పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 19 కేజీబీవీ పాఠశాలలో 5800 మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని,13 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్నిఇంటర్మీడియేట్ విద్యను అనుసంధానించారని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా నాగిరెడ్డిపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకు రూ.48 లక్షల నిధులు మంజూరయ్యాయని ఇంటర్మీడియేట్ తరగతుల కోసం 03 అదనపు గదుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. ఆమె వెంట ఎస్ఓ గీత ఉన్నారు.

## తాటిచెట్టుపై నుంచి పడిన గీత కార్మికుడు

### విరిగిన రెండుకాళ్లు

సిరికొండ: ఆగస్టు, 21( ప్రజా జ్యోతి) తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి రెండు కాళ్లు విరిగాయినిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండల కేంద్రంలో తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడి తీవ్ర గాయాలు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం తాటి చెట్టు పై కల్లు గీస్తున్న సమయంలో కాకి వచ్చి తన్నడముతో మోకుజారి కిందపడ్డాడని కొంత దూరంలో కల్లు తాగుతున్న కొందరు వ్యక్తులు తెలిపారు. తాటి చెట్టు పై నుంచి మోకుజారి కింద పడ్డ అతిమళ్ళ శ్రీనివాస్ గౌడ్ తీవ్ర గాయాలతో ఎడమవైపు కాలు బొక్క విరిగి బయటకు రావడం జరిగింది. కుడి వైపు కాలు మడుమ భాగంలో రెండు చోట్ల విరిగినట్టు తెలిపారు. హుటా కొట్టిన నిజామాబాద్ ఆసుపత్రికి తరలించి నోవా స్టార్ హాస్పిటల్లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కు అయినా ఆయన కాలు విరగడంతో, ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రామారెడ్డి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి) రామరెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 2025- 26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల లో భాగంగా ఉపాధి హామీ పథకం కింద వివిధ రకాల స్కీములను లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఇందులో భాగంగా పశువుల షెడ్లు,గొర్రెల షెడ్లు,ఇంకుడు గుంతల నిర్మాణం, కంపోస్టు ఎరువు తయారీ,అజోలా,గుంతలు, హార్టికల్చర్,మొదలగు పనులు,మరియు ఇందిరమ్మ ఇండ్ల పై గురువారం పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించబడింది.

## నియోజక అభివృద్ధిపై చర్చకు సిద్ధం

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్

నాగిరెడ్డిపేట్,ఆగష్టు21(ప్రజాజ్యోతి): రైతులను రాజకీయ ప్రయోజనల కోసం వాడుకోవద్దని నియోజక అభివృద్ధిపై మేము చర్చకు సిద్ధమని నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి నీటిని వదలడంతో మండలంలోని మంజీర నది పరివాహక ప్రాంతంలో ముంపుకు గురికావడంతో బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ముంపు గ్రామాలను సందర్శించి వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడి నిజాంసాగర్ ప్రాజెక్ట్ ద్వారా 1 లక్ష 25 వేల క్యూసెక్కుల నీటిని వదలడంతో పంటపొలాల్లో నుంచి నీటి మట్టం తగ్గిందని వారు పేర్కొన్నారు. రైతుల కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ అనిఅన్నారు. కార్యక్రమంలో నాయకులు రాంచంద్రారెడ్డి, సుధాకర్, ఇమాం, శ్రీరాంగౌడ్, సురేందర్ గౌడ్, లక్ష్మణ్ ఠాగూర్, షాహిద్ పాషా, సాయాగౌడ్, సంతోష్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## మెగా రక్తదాన శిబిరం

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 21. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మహమ్మద్ అలీ షబ్బీర్ కుమారుడు మహమ్మద్ ఇలియాజ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు ప్రారంభం కావడం జరుగుతుందని,రక్తదానం చేసిన రక్త దాతలకు హెల్మెట్ ను బహుమతిగా అందజేయడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయమని అడగడంతో వెంటనే స్పందించి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మహమ్మద్ ఇలియాజ్ కి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,రెడ్ క్రాస్ ల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.తలసేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని వారి ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,ఎర్రం చంద్రశేఖర్,వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## మోర్తాడ్ లో దివ్యాంగులకు ఫిజియోథెరపీ

మోర్తాడ్ ఆగస్టు 21( ప్రజా జ్యోతి) మోర్తాడ్ మండలంలోని భవిత ప్రత్యేక అవసరాలు గల విద్యా వనరుల కేంద్రంలో ఫిజియోతెరపి నిర్ధారణ గురువారం వైద్యులు డాక్టర్ ధోపతి అఖిల పాల్గొని వచ్చినటువంటి దివ్యాంగులైన పిల్లలను గుర్తించి వారికి వ్యాయామం ఫిజియోథెరపీ వ్యాయామాలు చేయించారు ఈ సందర్భంగా శిబిరంలో మండల విద్యాధికారి సమ్మిరెడ్డి మాట్లాడుతూ భవితలో అందించుచున్న ఫిజియోథెరపీ శిబిరాన్ని దివ్యాంగులైన పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ ధోపతి అఖిల ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ ప్రేమ స్వరూప తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే


మాక్లూర్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)మండల పరిధిలో పలువురు మృతుల కుటుంబాలను గురువారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ పరామర్శించారు. బోర్గం కే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మెడిద గంగాధర్ తండ్రి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అలాగే మదనపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త పోతనకర్ సత్యనారాయణ, సాట్లాపూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త భగవత్ జనంత్ రావు ఇటీవల మరణించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అధైర్యపడొద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట రాజేందర్,రమేశ్ నాయక్,ఓడ్డన్న, బడుగు సత్యం, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రతకు నోచుకోని గ్రామాలు

ఇందల్వాయి. మండల ప్రజా జ్యోతి న్యూస్ . ఇందల్వాయి మండల వివిధ గ్రామాలల పెద్ద ఎత్తున విష జ్వరాలు , అనారోగ్యాలు పెరుగుతున్నాయి. ఎంపిడిఓ ఆఫీస్ ముందు ధర్నా చేసి వినతిపత్రం ఇచ్చాం. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి . ఎం వెంకన్న. మండల సహాయ కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ గ్రామాలలో జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం నియమించనందున అస్తవ్యస్త పారిశుధ్యం వలన పారిశు ధ్య%శీ%మెరుగు లేక పోవడం. రోజు విడిచి రోజుగాని వారంకు ఒకరోజు గానీ ప్యాగింగు చేయనందున దోమలు విపరీతంగా పెరిగిపజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, సానిక సంస్థలకు నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మురుగు కాల్వల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దోమల వృద్ధి తీవ్రంగా ఉంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పంచాయతీ అధికారులను అప్రమత్తం చేయాలని,నిదులు అందించాలని కోరుతూ కోరుతున్నాం




# హెల్మెట్ ధరించకపోవడం వల్లే..



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బాల్కొండ ఆర్ సి ఆగస్టు 21 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడు గ్రామంలో 21.08.2025 రోజు తల్లవారు జామున 4 గంటలకు పోచంపాడు గ్రామానికి చెందిన మహమ్మద్ అఖిల్ వయస్సు 26 సంవత్సరాలు అనే వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా మోటార్ సైకిల్ నడిపి పోచపాడు ఎక్స్ రోడ్ లో సోషల్ వెల్ఫేర్ స్కూల్ దగ్గర డివైడర్ నీ డీ కొని తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. హెల్మెట్ ధరించకపోవడంతోనే తల పగిలి మృతి చెందాడని, హెల్మెట్ ధరించి ఉంటే చిన్న గాయాలతో ప్రమాదం నుండి బయట పడేవాడని , ఇకనైనా అందరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, హెల్మెట్ ప్రాముఖ్యత గురించి వాహన దారులు తెలుసుకొని ప్రాణాలు కాపాడుకోవాలని మెండోరా సుహాసిని తెలిపారు

## పర్యావరణాన్ని కాపాడుదాం



బాల్కొండ ఆర్ సి ఆగస్టు 21 ప్రజా జ్యోతి నిజామబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండల్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈరోజు అక్కినేని అమల కి విత్తన గణపతి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా అమల మాట్లాడుతూ సీడ్ గణేష్ కొత్తగా న్యాచురల్ గా పర్యావరణానికి ఇబ్బంది లేకుండా సీడ్ చాలా బాగుంది అని తెలిపారు విత్తన గణపతి అందజేసిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఆర్డినేటర్ బోజనారాయణ మరియు కమల్ గౌడ్ పాల్గొన్నారు

## మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

మోర్తాడ్ ఆగస్టు 21( ప్రజా జ్యోతి) సీపీస్ ను రద్దుచేసి ఓపీస్ ను పునరుద్ధరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ పిఆర్టి యు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సెప్టెంబర్ ఒకటవ తేదీన జరుప తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని పోస్టర్లను మోర్తాడ్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు గుడిబండగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రగతి కుమార్ మండల అసోసియేట్ అధ్యక్షులు రవి మండల కార్యదర్శి రాములు ఉపాధ్యాయులు అశోక్ రమణ చారి దీపిక పద్మ భూలక్ష్మి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిలుకి కరెంట్ షాక్



ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్. ఇందల్వాయి: మండలంలోని ఇందల్వాయి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామ సేవకుడిగా పని చేస్తున్న సాయిలు (అలియాస్) పుల్లన్న గత కొన్ని రోజులుగా గ్రామపంచాయతీ వర్కర్ గా పనిచేస్తున్న మాదిగ సాయిలు అలియాస్ పుల్లన్న విద్యుత్ దీపాలు వీధి దీపాలు పెట్టే సమయంలో కరెంట్ షాక్ తగిలి ప్రాణాప్యంలో ఉన్నాడు

## గణపతి విగ్రహాలను తమ గ్రామాలకు తరలిస్తున్నారా జాగ్రత్త

ఇందల్ వాయి: మండల ప్రజా జ్యోతి న్యూస్. ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోఎస్సై జి సందీప్. ఆధ్వర్యంలో ఎంపీడీవో అనంతరావు ఎమ్మార్వో వెంకట్రావు సహకారాలతో పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన గణపతి నిర్వహణ శాంతి కమిటీ సమావేశం ఇందల్వాయి పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు.

## పాకాలలో రేషన్ కార్డుల పంపిణీ

సిరికొండ: ఆగస్టు, 21 (ప్రజా జ్యోతి) పాకాల గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి వేలిన భాస్కర్ రెడ్డి ఆదేశాలతో సిరికొండ మండలం పాకాల గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పది సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 18 నెలల్లోనే రేషన్ కార్డు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవ సంఘం మండల అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్, సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టిఎల్ఎం మేళా సందర్శన



బాల్కొండ ఆర్ సి ఆగస్టు 21 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ఎంలు ఈరోజు టి ఎల్ ఎం మేలా టీజ్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ద్వారా విద్యార్థులకు సులభ పద్ధతిలో అర్థమయ్యే రీతిలో బోధన చేసేందుకు వివిధ రకాల ఆకృతులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల రూపొందించిన మేళాను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి టిఎల్ఎం మేళ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీడీవో సంతోష్ కుమార్ అన్నారు విద్యార్థులకు సులభ పద్ధతిలో అర్థమయ్యేలా రూపొందించిన మెటీరియల్ను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది కార్యక్రమంలో ఎంఈఓ స్వామి బాబాపూరు ప్రధాన ఉపాధ్యాయులు శేఖర్ ఉపాధ్యాయులు నవీన్అన్ని పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మహాధర్నాను విజయవంతం చేయండి

బాల్కొండ ఆర్ సి ఆగస్టు 21 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో డిటిఎఫ్. ఉపాధ్యాయుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూ ఎస్ పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మూడవ ఉద్యమంలో భాగంగా హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 23న ఉదయం 11 గంటల నుండి మహాధర్నా నిర్వహించబడుతుంది. ఇట్టి ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ మరియు 317 జీవో బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని తన మేనిఫెస్టోలో పేర్కొన్నప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన హామీల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరం. 2023 జూలై నుండి అమలు కావాల్సిన పిఆర్సి గాని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏల మంజూరు విషయంలో గాని, రెండేళ్లుగా పెండింగ్ లో ఉన్న బిల్లుల మంజూరు విషయములో గాని ప్రభుత్వ దాటవేత వైఖరి సరైంది కాదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డి. టి. ఎఫ్. భీమ్ గల్ మండల శాఖ పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

1, బల్లెం జాన్ విల్సన్ (డీటీఫ్. భీంగల్ మండల అధ్యక్షులు )
2, గట్టు ఈశ్వర్ (డీటీఫ్ భీమ్గల్ .మండల ప్రధాన కార్యదర్శి)
3. సంగీత ( డి టి ఎఫ్ మహిళా అధ్యక్షురాలు భీంగల్ శాఖ)

# నలుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 21. (ప్రజాజ్యోతి) దొంగతనాలు, అటెన్షన్ డైవర్షన్ దొంగతనాలకు పాల్పడిన నలుగురు అంతరాష్ట్ర దొంగల అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర. తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తేదీ 26.02.2025 న భిక్నూర్ గ్రామంలో సాయంత్రం అందాజ 04:30 గంటల సమయంలో భిక్నూర్ బాయ్స్ హై స్కూల్ ప్రక్కన గల దత్తాత్రీ బాంబు మర్చంట్ షాప్ వద్దకు అక్కడ ఒంటరిగా ఉన్న బిక్నూర్ మండల కేంద్రానికి చెందిన మహిళా ఊరే లక్ష్మీ, అయిన పిర్యాదిరాలు వద్దకు వచ్చి షాప్ పేరు పై లోన్ ఇప్పిస్తా అని మాయ మాటలు చెప్పి ఆమె ఒంటిపై గల అందజ మూడు తులాల బంగారు పూస్తేలతాడు ను దొంగిలించి న విషయంలో దొంగతనానికి సంబందించిన తేదీ 26.02.2025 నాడు భిక్నూర్ పోలీస్ స్టేషన్ లో అటెన్షన్ డైవర్షన్ దొంగతనం కి సంబంధించి క్రైమ్ నం. 65 /2025 యు/ఎస్ 318(2), 303(2) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదయిందన్నారు. తదుపరి విచారణను పురోగమింపజేసిన భిక్నూర్ పోలీసు అధికారులు బాధితుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాలని పరిశీలించి పలు ఆధారాలను సేకరించారు. కామారెడ్డి కామారెడ్డి ఏ ఎస్ పి, బి చైతన్యారెడ్డి పర్యవేక్షణలో భిక్నూర్ సీఐ , సిసిఎస్ ఇన్స్పెక్టర్, భిక్నూర్ ఎస్ఐలు సిబ్బంది తో ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించగా, కేసుకు సంబంధించి టోల్ గెట్ వద్ద ఒకరిని, కామారెడ్డిలో ముగ్గురిని మొత్తం నలుగురుని అనుమానితులుగా నిందితులను అదుపులోకి తీసుకొని, వారు ఇచ్చిన నేరం ఒప్పుకోలు ఆధారంగా, దొంగిలించిన భిక్నూర్ కేసు కు సంబందించి కేసులో గల బంగారు పుస్తెలతాడు అందజ 03 తులాల, రెండు కార్లు, ఒక బైక్, ఈ బైక్ ముందు భాగంలో ఎం.హెచ్ 27 సిఎల్ 9425 అని, బ్యాక్ సైడ్ ఫేక్ నెంబర్ ప్లేట్ టి 27 సీఎల్ 2495, నలుగురి వద్ద నుండి మొబైల్స్ ను స్వాధీన పరుచుకున్నారన్నారు. ఈ వ్యక్తులు పై కేసుతో పాటు ఇదే సంవత్సరం జనవరి నుండి అదిలాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలో గల పలు పోలీస్ స్టేషన్ల పరిదిలో దొంగతనాల కి పాల్పడిన ఇంకా 08 నేరాలకు సంబంధించిన వాటిని ఒప్పుకోవడం జరిగిందన్నారు. ఇవే కాకుండా ప్రదాన నిందితుడు అయిన %ూ%1: ఆఫ్తాబ్ అహ్మద్ షేక్, గతం లో తెలంగాణ రాష్ట్రం లో వివిద జిల్లాలో దాదాపు 60 వరకు దొంగతనాలు, అటెన్షన్ డైవర్షన్ దొంగతనాలకు పాల్పడినాడని, ఇట్టి విషయంలో జైల్ కు కూడా వెల్లి వచ్చినాడన్నారు. ఇట్టి దొంగ గురించి అదిలాబాద్, నిర్మల్, హైదరాబాద్,సిద్దిపేట జిల్లాలకు సంబందించిన పోలీస్ లు గాలింపు చేపట్టిన చిక్కలేదు, ఇట్టి వ్యక్తి గురించి వివిద టీవీ చానెల్లో ప్రకటించిన ఈ దొంగ చిక్కడం లేదు అని పలు రకాల కథనాలు ప్రచురించబడినవి అన్నారు. అరెస్టు అయిన నిందితులు మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన నాందేడ్ జిల్లా ముఖేడ్ మండలం సనత్ నగర్ కు చెందిన ఆఫ్తాబ్ అహ్మద్ షేక్, మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన నాందేడ్ జిల్లా ఉమ్మడి మండలానికి చెందిన ఫహీమాబేగం ఫహీమ్ సయ్యద్, మూడవ ముద్దాయినటువంటి కబీరుద్దిన్ అబ్దుల్‌రహ్మాన్ షేక్ మహారాష్ట్ర నాగపూర్ పట్టణాల్లోని న్యూ శుక్రవారం మహల్లో నివాసం ఉంటాడు. నాలుగవ ముద్దాయి దీపక్ కిషన్ సాలుంకే మహారాష్ట్రకు చెందిన నాగపూర్ జిల్లా కేంద్రంలోని జయలక్ష్మి హౌసింగ్ సొసైటీ లో నివాసం ఉంటాడన్నారు. వీరు ఆదిలాబాద్ లో నాలుగుసార్లు, నిర్మల్ రూరల్ లో, సిద్దిపేట్, కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండల్, సైబరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మియాపూర్, నిర్మల్ టౌన్ లలో తదితరచోట్ల పలు దొంగతనాలు చేసి సుమారు 16 తులాల వరకు బంగారు నగలను అపహరించారన్నారు. ఈ కేసును ఛేదించిన విచారణాధికారి భిక్నూర్ సీఐ ఎం.సంపత్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్, భిక్నూర్ ఎస్ఐ డి.ఆంజనేయులు, ఉస్మాన్ సీసీఎస్ ఎస్ఐ, సిబ్బంది, ఏఎస్ఐ వెంకట్రావ్, కానిస్టేబుల్ రజనీకాంత్, రాములు, కిషన్ గౌడ్, సి సి ఎస్ కానిస్టేబుల్ రవి, రాజేందర్, మైసయ్య, రమేష్ యాదవ్, మేకల నరేష్, జి.నరేష్ కుమార్ లను, వారి బృందాన్ని అభినందించడం జరిగింది. అన్నారు. గ్రామాలలో కానీ పట్టణాలలో కానీ ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపించినా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా ప్రజలను కోరుతున్నాం అన్నారు.

## ఆనందంలో నూతన రేషన్‌కార్డులు

సిరికొండ: ఆగస్టు, 21( ప్రజా జ్యోతి) సిరికొండ మండలం తూంపల్లి గ్రామంలో 125 నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశంతో కాంగ్రెస్ నాయకులమంతా కలిసి పంపిణీ చేశామని గ్రామ శాఖ అధ్యక్షుడు తెడ్ల లక్ష్మణ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డు అందించడం చాలా గొప్ప విషయం అని ఆయన అన్నారు. పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు. రేషన్ కార్డులతో లబ్ధిదారులు ఆనందిస్తున్నారని అన్నారు. నూతన రేషన్ కార్డులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యేకు భూపతి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు తెడ్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, మాజీ సర్పంచ్ దేవరాజ్, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్, కారోబార్ బాలరాజ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

సిరికొండ: ఆగస్టు, 21( ప్రజా జ్యోతి)ఇందిరమ్మ ఇండ్లను త్వరత గతిన పూర్తి చేయాలిసిరికొండ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్ట్ గ్రామమైన చిన్న వాల్గోట్ లో. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశంతో ఇండ్లను పరిశీలించి వేగవంతం చేయాలని సూచించిన ఎంపీడీవో కె ఆర్ మనోహర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ అనూష, పంచాయతీ కార్యదర్శి చరణ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి డిసిసి కార్యదర్శి గొల్ల ఎర్రన్న స్థానిక నాయకులు బాడాల మైపాల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రోడ్ల గోవర్ధన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సాయి రెడ్డి, కారోబర్ సాయిరాం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, మేస్త్రీలు వీరందరికీ పలు సలహాలు సూచనలు చేసి తర్వాత గతిన ఇండ్లు పూర్తి చేయాలని వారికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అనంతరం తాపీ మేస్త్రీలు మాట్లాడుతూ రేపటి నుండి ఇందిరమ్మ ఇల్లు వేగవంతం గా పనులు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. లబ్ధిదారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు త్వరగా రావడం సంతోషంగా ఉందని వారన్నారు.